ఆంధ్రభూమి
ఆదివారం, 4-7-1976
వినోదవాల్మయనాథుడు

పెద్ద మనిషి

మాధవరావు పటేలంటే ఊరంతా హడల్ గాకపోయినా, కావలసిన గౌరవ మిస్తుంది. వినయమూ విధేయతా చూపిస్తుంది ఆ ఊరు. మాధవరావు యువకుడు. ప్రజాసేవ గ్రామోద్ధరణల పట్ల అతని కున్న ఉత్సాహము, సేవా పరాయణత కనిపిస్తాయి అతని మాటల్లో. వాటి వెనుకనున్న స్వార్థం. అది కొరి కాంక్ష చూడలిన వాళ్ళు కొందరే అయితే ఈ కొందరూ అతన్ని గురించి పట్టించుకోనివారు. మాధవరావు విద్యావంతుడేమీ కాదు. ఆ ఊళ్ళో హైస్కూలున్నా. తన మేధస్సును పదికిరాని పదుపులకోసం వినియోగించడ మిష్టం లేక తన కిచ్చిన కొద్దిపాటి చదువుతోనే తృప్తి

క్రీ. శే. చెనాపురపు రాచప్ప

పడి చదువుకు గుడ్‌బై చెప్పాడు. ఇందుకు మరొక కారణం కూడా లేకపోలేదు. అతను అందుబాటులో ఉన్న ఒక ఐదుపుల యింట్లో ఉండి చదువుకుంటున్నాడు. స్వగ్రామము ఏదో క్షగ్రామమనీ. అక్కడ వీరి బ్రతుకులు కూడా అంతంత మాత్రమే నని చెప్పుకుంటూ ఉంటారు చాలమంది.

ఇక ఈ ఊళ్ళో చదువు పేరుతో కోడలో పాగా వేశాడు. మగదిక్కు లేని వారింట్లో నిరభ్యంతరమైన స్వేచ్ఛ వారి అమ్మాయి ని కనిపెట్టాడు. అంతకు చాలా ముందుగానే వందల ఎకరాల వారి భూముల్ని, ఆస్తిపాస్తుల్ని కనిపెట్టాడు. వల పేశాడు. వలితము సాధించాడు. కోడలు రాజు అయినాడు.

అప్పటికే అతని వయస్సు సుమారు రెండు దశాబ్దములు. ఈ చదువులు వ్యర్థమని ఎప్పుడో తెలిసి కొన్నవాడు గనుకనే: ఆప్పటివరకూ చదువు నెట్టుకొచ్చినవాడు ఆ నాటితో వస్తి చెప్పాడు.

తరువాత.

ప్లాను వేశాడు. కష్టపడ్డాడు. ప్రజా నాయకులనున్నవాళ్ళను. తన పనిచేసి పెట్టగలరనుకున్న వాళ్ళను. ఆశ్రయించాడు. కాకా పట్టాడు. జేజే కొట్టాడు. ఇలా సోపాన క్రమంలో ఇంతింతే —— అన్నట్టు పైకి వెళ్ళి కూడు న్నాడు.

అతని దృష్టిలో తా నందరికంటె ఉన్నతుడు. తన చుట్టూ ఉన్నవాళ్ళలో అలా అనిపించుకోవడము అతనికి మహదానందము. అందుకోసమే మాతడు బర్చులో వెనుకాడే మనిషికాదు.

ఇలా తనకు తాళం వేసేస్థాయిదాకా కాకుండా ఒక ప్రత్యేక గుమస్తా కూడా తయారయినాడు. ఏదైనా తన మాట పూర్తిచేసి "ఎం లలూ:" అనగానే చిన్న వికిలింపులో "బ్రహ్మాండమే లా!" అంటాడు గుమస్తా బాలయ్య.

టీకాగ్లాసు, కూలిలు పని చేసున్నప్పుడు పొలం గట్టుమీద తిరిగే మాధవరావు గారి కీని. బాలయ్య అనుసరణ బాలా అద్భుతమైనది. తానూ తన వ్యవసాయమూ అంతా తన కోసం కాదని. జీతగాళ్ళ కోసం కూలీల కోసం. జనాధికం కోసమనీ బాటుకుంటూ ఇంటాడు మాధవరావు.

"పటేలా! నదిమో పీలింగ్రవి గదా? ఏ మాయా దాని పంగతి!... దాంట్లగిన మన భూమేమన్నా ..." బాలయ్య.

విజయగర్వంలాటి మందహాసంతో "గిదన్నీ మనకేం జేస్తయి బాలా: యాడిదాడి బందోబస్తు జేసిన— మన దాకా ఎవ్రాడనుకోలే?" మాధవరావు.

ఈ బందోబస్తు ఏమిటో. ఎలా చేశాడో: బాలయ్యకు తెలీదు గానీ: ఈ ఆసలో పగవాడికి అధికారిణి అన మాధవరావుగారి పరదలుకు జరిగిన అన్యాయము: ఆమె పెళ్ళి తరువాత భర్తతో ఎక్కడో దూరంగా ఉంటున్న విషయం మాత్రము బాగా తెలుసు.

మాధవరావు గారివ్వుడు ముగ్గురు పిల్లల తండ్రి. పెద్దవాడు కొడుకు. ఇంటర్లో ట్యూషను చెప్పించే ఏర్పాటు చేశాడు. కాని అది సరిగా సాగలేదు. మొదట్లో ఒక విరుద్యోగ యువకున్ని ఏర్పాటు చేశాడు కొన్ని రోజులకే ఉద్యోగము రావడం వల్ల వెళ్ళిపోయాడు. తరువాత అక్కడి స్కూల్లోన్నే పనిచేసే ఒక టీచర్ని ఏర్పాటు చేశాడు. ఏదో చదువు అబ్బుతుంది అనుకునే రోజుల్లోనే బదిలీ కావడంవల్ల అతడూ వెళ్ళిపోయాడు. ఈ సారి చిరాకవిపించి మాధవరావుగారికి.

"బాలూ: పిలగాని పదువు నంగతే మీ మనమన బట్టకచ్చింది" అన్నాడు పనయనంతా చూస్తూ.

గదెట్ల పటేలా సూతం ఇంకొక పంతులి" అని రెండు రోజులు తిక్కుకుడానే ఆ స్కూలు కు కొత్తగా వచ్చిన టీచరు రామేశమును వెంటబెట్టుకొచ్చాడు బాలయ్య.

రామేశం వినయ విధేయతలు చూసి. కూడు గూడుల బారమంతా తన పై వేసుకొని. పిల్లవానికి మాత్రము బాగా చదువు చెప్తే చాలు, అన్నాడు మాధవరావు.

అతని ఆశ్రయం లభించడం గర్వకారణంగా ఉబ్బించి పొంగి పోయాడు రామేశము.

రామేశం అన్నటికే వివాహితుడు. పటేలింట్లో ప్రవేశించిన కొద్ది రోజులకే పక్కటుంక పమేతంగా దిగాడు. విశాలమైన పటేలింటో తమ కొన మొక భాగం కేటాయించ బడింది. ఎసకేమీ లోటు లేకుండా హాయిగా గడుస్తోంది.

ఈ క్రొత్త పంతులుతో తనకూ హాయిగానే ఉండనుకున్నాడు పటేలు.

"పంతులూ: జెర గీ లెక్కలు జూసావు" అని, "పంతులూ: పొలం బోదం నడు" అని ఎన్నెన్నో రకాల పనులకు వినియోగించుకుంటున్నాడు. పటేలన్న ప్రతి మాట కూ తాళం వేయడం తెల్సు రామేశముకు.

"పంతులూ: మనకేం తక్కువ రాజలం మనం" అని మాధవరావంటే, చిన్నగా నవ్వుతూ "రాజ లేమిటండి రా రాజులు గాదూ!" అంటాడు రామేశము.

పటేలు కుందేలును జూపుతూ 'పంతులూ: ఆ జింక జూడు ఎట్లా గుడుతున్నదో" అంటే "అబ్బా! ఎంత బాగుందండి. ఆ కొమ్ములూ అదీ:" అనే స్థితికి వచ్చాడు రామేశము.

సహోద్యోగులు, యితర మిత్రులూ "రామేశం వ్యక్తిత్వం లేనివాడని, అతని కాత్మగౌరవము శూన్యమని, క్రుతిమించిన అమాయకత్వము గలవాడని" ఇంకా అనేక విధాలుగా చెప్పుకోవడం మొదలైంది.

కాని జీతము డబ్బు నుండి పైసా కూడా ఖర్చులేక జీనితము గడుస్తున్నందుకు మహదానందము పొందుతున్నాడు రామేశము.

రామేశం భార్య వాగ్ధన. ఎర్రని రంగుతో విగబిగలాడుతూ అందంగానే ఇంటుంది. రామేశం విషయం మెలా ఉన్నా, అతని తండ్రీ, ఇతర కుటుంబ పద్యులంటే ఆమె కెక్కడ లేని కోపము. ఆ కోపంతో అప్పుడప్పుడు తల్లిగారింటినుండి రావడానికి సమేతురా ఒప్పుకోక నానా అగచాట్లు పాలు జేసేది రామేశంను కాని యీ యింట్లో ఉంటున్నప్పటి నుండి ఆమె కోపము తగ్గి తనతో బాగా ఉండడం చూసిన రామేశం విషంగానూ ఎంతో ఆనందంగా ఉంటున్నాడు.

నాగమ్మ ఇంటా ఉండగా. "ఏకేం పంతులూ! జనకాడికి పెపలేతే ఇమ జెయ్. ఉడ వాడుగెకిరాలు పొలం బూపి పెట్టా. ఏమద్యోగము ఏంకతా మజగా బతుకుదువుగాని" అంటూ ఉండేవాడు మాధవరావు.

కొంత కాలము గడిచింది. ఇంత కాలానికి తాను తండ్రి కాబోతున్న విషయం తెల్సిన రామేశం అవదు లేని ఆనందంతో నాగమ్మను పెన వేసుకొని ముద్దులతో ముంచబోయాడు కాని "ఇదు ఉండండి:" అని ఒక్క కసిలింపుతో విదిలించుకుని "ఎన్ను దొస్తారు ఊరునుండి:" అని అడిగింది అమాయకంగా.

"ఎంత: రెండ్రోజుల పని అన్నారు పటేలుగారు. కాకపోతే మరొక్కరోజు ఎక్కువవుతుందేమో: అంతే" అన్నాడు రామేశము.

ఈ మధ్య చాలా కొజల నుండి పటేలు పనులమీద ఎక్కడికక్కడికో వెళ్ళటం మామూలు ఎన్నైంది రామేశంకు.

ఊరు నుండి మైలు దూరం వాటుగానే పేలైంది బస్సు. తన కది (మిగతా ౩౨ పేజీలో)

తుంగభద్ర ఎగువ కాలువ రెండవ దశ

జె. రాజారావు
మధ్యతరగతి నీటిపారుదలశాఖ
సీనియర్ ఇంజనీర్

తుంగభద్రానది పడమటి కనుమలలో పుట్టి కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములగుండా 400 మైళ్ళ మేర ప్రవహించి కర్నూలు జిల్లా శంకరభట్ల ఆనకట్టకు 16 మైళ్ళ దిగువన సంగమేశ్వరమువద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఈనది 8.6 శ పెనీ వాహ్య ప్రదేశ పరివాహ ప్రదేశం 21 30 000 క్యూసెక్కుల నీటితో ప్రవహిస్తున్నది. 1944వ సంవత్సరంలో మద్రాసు, హైదరాబాదు రాష్ట్రములు ఒడంబడిక మేరకు ఉభయ ప్రభుత్వములచేత ఈ నదిని కర్ణాటక రాష్ట్రంలో హుల్లావుర్ము దగ్గర 5.712 అడుగుల పొడవు 162 అడుగుల ఎత్తుగల డాముపు నిర్మించి 146 మ. మై. ప్రదేశము కలిగిన ఒక జలాశయము నిర్మింపబడింది. ఈ జలాశయమునుంచి తుంగభద్ర ఎగువ కాలువ, దిగువకాలువ అను రెండు పెద్దకాలువలు కుడిప్రక్కన పేరొక పెద్దకాలువ ఎడమప్రక్కన ఏర్పాటు చేయుటకు సంకల్పింపబడినది.

ఈ జలాశయము నిర్మాణముతో పాటుగా 201 మైళ్ళ 45 ర్లాంగుల పొడవు గలిగిన ఎగువ కాలువ త్రవ్వకము ఆంధ్రలో చేర్చబడినవి. యిందు మూలమున తుంగభద్ర ప్రాజెక్టునిర్మాణముగాను బాగుదేశ అభ్యర్థుని ఆదేశానుసారము భారతప్రభుత్వము ఆంధ్ర, కర్ణాటక, రాష్ట్రప్రభుత్వముల ప్రతినిధులతో తుంగభద్రదిలో ఏర్పాటు చేయబడినది.

ఒకప్పుడు రాజలవిషయగా పేరుగాంచి బొగ్గాగ్యాలతో తుంగభద్ర రాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపూరు జిల్లాలు కరువు కాటకాలకు గురిఅగుచున్నవి. ఈ ప్రాంతదూములకు తుంగభద్ర ఎగువకాలువ ద్వారా నీటివసతి కలుగజేసి వస్త్ర వ్యాపులను చేయుటానికి ప్రభుత్వము కృషిచేయుచున్నది. కాలువ త్రవ్వకము పని రెండుదశలలో పూర్తిచేయుటానికి సంకల్పింపబడినది.

తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణము మొదటిదశలో తుంగభద్ర జలాశయమునుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతములో 78 కి. మీ. ల పొడవున కాలువ తవ్వకము పూర్తిచేయబడినది. ఈ విధానకాలువ క్రింద 35,000 ఎకరములభూమి సాగుచేయుటకు నీటివసతిని కల్పించవలసినది. ఈ ఎగువ కాలువగుండా ప్రవహించు నీటిలో 1000 క్యూసెక్కులనీరు ఉరవకొండవద్ద 5 మైళ్ళ పొడవుగలిగిన డీపకట్ ద్వారా పెన్నానదిలోనికి తరలింపబడుచున్నది. పెన్నానదికి అనంతపురం జిల్లాలో పెనకచెర్లవద్ద మధ్యపెన్నారు రెగ్యులేటరు నిర్మింపబడినది. ఈ రెగ్యులేటరునుండి నీటిని దక్షిణకాలువద్వారా 50 మైళ్ళ పొడవున కొనిపోబడి నాలుగు లక్షలకు తరలింపబడుచున్నది. యిదే రెగ్యులేటరునుండి 11 మైళ్ళ 2 పర్లాంగుల నిడివిగల కాడపట్రాంతి కాలువ త్రవ్వబడినది. మధ్య పెన్నారు దక్షిణకాలువ నీటిలో 40,165 ఎకరములను కాడపట్రాంతి కాలువనీటిలో 30,000 ఎకరములను సాగుచేయుటకు నీటి కల్పించబడినది. మధ్య పెన్నారు రెగ్యులేటరు ఉత్తరకాలువనీటిని వినియోగించి 13,500 ఎకరముల భూమికి నీటివసతి కలుగజేయబడినది.

తుంగభద్ర ఎగువకాలువ మొదటి దశ నిర్మాణమునకై సుమారు 1350 లక్షల రూపాయలఖర్చు పెట్టబడి 1,12,000 ఎకరముల భూమికి నీటి వసతి కల్పించబడినది.

తుంగభద్ర ఎగువకాలువ త్రవ్వకము పని రెండవదశలో 25 కోట్ల రూపాయల ఖర్చుతో 1 22,960 ఎకరముల భూమికి నీటి వసతి కల్పించుటకు ప్రభుత్వము సంకల్పించింది. ఈ దశలో ముఖ్యముగా 78 కిలోమీటర్ల పొడవుగల వెడల్పు జేసి, కాలువ అనుసరించి రెండు ప్రక్కల పైపింగ్ అనగా సిమెంటు కాంక్రీటు పూతపూయుటకు సంకల్పించారు. దీనివలన ఉనకాలువల త్రవ్వకము పెన్నానదికి పైభాగమందున్న జలాశయము నిర్మాణము, ఈ జలాశయమునుంచి కడప నిజీణకాలువ, కడప తూర్పు కాలువల త్రవ్వకము, మధ్య పెన్నారు దక్షిణ కాలువను పరిత్రవ్వుటకు, సిమెంటు కాంక్రీటు పూతపూయుట ఈ కార్యక్రమములో వున్నవి.

78 కిలోమీటర్ల పొడవుగల తుంగభద్ర ఎగువకాలువలో యింతవరకు 852 లక్షల రూపాయలు ఖర్చుచేసి 75 కి. మీ. వరకు కాలువను వెడల్పుచేసి సిమెంటు కాంక్రీటు పూతపూయడంపూర్తి అయినది. మిగిలినమూడు వందల మీటర్ల పొడవున పనిగూడా ఈ మాసంలో పూర్తిచేయుటకు సంకల్పింపబడినది. 59 కిలోమీటర్ల పొడవుకలిగి 29 పంటకాలువలు గలిగిన గుంతకల్లు బ్రాంచి కాలువ త్రవ్వకమునకు పూర్తిఅయినది. గుంతకల్లు బ్రాంచి కాలువకు అనుబంధ రెండు చిన్న కాలువలు ఏర్పాటుచేయ బడుచున్నవి. 40. కి. మీ. పొడవు గలిగిన అలూరు చిన్నకాలువలో యింతవరకు 15. కి. మి. పొడవున నీటియెక్కువ ఏడు పంటకాలువలతో కూడా త్రవ్వకమునకు పూర్తిఅయినది. గుంతకల్లు బ్రాంచి కాలువ పరిధిలో నీటి వసతికాలువలపై యింతవరకు 484 లక్షల రూపాయలు ఖర్చుచేయబడినది. ఈ కాలువలద్వారా ఇప్పటివరకు అనంతపురజిల్లాలోని గుంతకల్లు కుదువకొండ నల్లచెరువు కర్నూలుజిల్లా ఆలూరు తాలూకాలోను 28,166 ఎకరాల భూమికి నీటివసతిని కల్పించబడినది. ఈ 28,166 ఎకరాలలో యిప్పు (మిగతా ౩౨ పేజీలో)

ఒకనాటి మాటకాదు

—ముద్రకర్త శ్రీనివాస్

చాలా పేటినుండి 90వ నంబరు బస్సు లేకపోవడంవల్ల, కోటి బస్సుస్టాండులో రద్దీ పెరిగింది. ఎప్పుడ్నీ గమనక. హోమ్ గార్డులు వచ్చి, అందరినీ క్యూలో నిలబెట్టారు. దానితో ఇంటికి వెళ్ళాలనే తొందరలో ఉన్న ప్రయాణీకులు తమ సమస్యనీ, కోపాన్నీ ఆర్.టి.సి కి బదులు ఆ హోమ్ గార్డులపై ప్రదర్శించారు.

చిత్తడి కొరక తీర్చ వచ్చిన దేవుడిలా నెమ్మదిగా లాసే వచ్చింది బస్సు. అది ఆగీ ఆగకముందే, ఎదురుచూసీ చూసీ విసుగెత్తిన ప్రయాణీకులు "హ్యూ"వి పాటించక ఎవరి శక్తి కొద్ది వాళ్ళు తోసుకుంటూ ఎక్కారు.

స్నేహితునికి ఆరుగంటలకల్లా వస్తానని చెప్పడంవల్ల, నేను కూడా తోసుకుంటూ బస్సులో కెక్కాను. దగ్గరలోనున్న వాళ్ళు దిగగానే వెంటనే కొట్టాడు కండక్టరు. ఎక్కలేం వారివి, కోపం. విసుగు. జనుగుల్లతో మిళితమైన మోహాలతో పడి లేని తూలారమంతా మోస్తున్న దానిలా నెమ్మదిగా రాంద జేస్తూ డ్రైవరేరింది. బస్సు..

గొల్కొండ చౌరస్తా వచ్చింది. ఉన్నట్టుండి ఎడబాళ్ళలో నుండి ఒకానిడ పెద్దగా అరవడం మొదలైంది తన చేతిబాగ్‌లో నుండి 20 రూపాయలు ఎవరో కొట్టేశారని, వెతికించి పెట్టమని అనిన కండక్టరును పెద్దగొంతుతో కోరింది. అప్పటికే ఆలస్యమయి. టికెట్లు ఇస్తూ పూరిగా నిండిపోయిన ప్రయాణీకుల మధ్యనుండి అతికష్టంగా దారి చేసుకుంటూ వినిగిపోయిన కండక్టరు ఆమె గొడవను లెక్కచేయలేదు. ప్రక్కనావిడ రీసెర్చిచేసిన దానిలా "ఇంతకుముందే దిగిపోయిందే లనిడ నిన్ను కూ పునకు గళాలున మనపై పడింది, అప్పుడు అడిక్కులు ఆమె చేతిలో పడివుండొచ్చు" అంది. డబ్బులు పోగొట్టుకున్నవ్యావిడకూడా గురుకు తెచ్చుకుంటున్నట్టు మొహం పెట్టి "అవునవున"ంది. వితికింపమని కొందరన్నా, ఇంకొందరు "చలో, చలో" అన్నారు. ఇంకా కొందరు "ఇంతకుముందు నైజీలో దిగిపోయి నానిడే దొంగ" అని రూఢి పర్చేశారు చెయుకవివు నుంచున్న నాకు ఈ గొడవంతా దాగా అర్థమవ లేదు.

కవాడిగూడా రాకముందే నేను తలుపుదగ్గరకువచ్చి దిగడానికి సిద్ధంగా ఉన్నాను. "అయ్యా, నా బిడ్డ అనుపత్రిలో ఉంది అమెకోసం మందులు తీసుకెళ్ళాలి కష్టపడి దాచిన డబ్బు ఉరకంగా పోగొట్టుకున్నాను, దయచేసి తలా ఓరూపాయి వేసి పుణ్యం కట్టుకొండయ్యా" లేకపోతే నా బిడ మందులు లేకుండా అన్యాయంగా వచ్చిపోతుంది. "అంటూ హృదయార్థంగా ఏడుస్తోంది. అడబ్బులు పోగొట్టుకున్నావ్ ఏదో "పేపాలు చాలు జేయ్యమ్మా" అంటూ కసుదుతున్నాడు పెద్దమనిషిలా ఉన్న ఒకాయన. "సరేలే. మాకేం డబ్బులెక్కువయ్యాయా. లేక చెట్లకు కాస్తున్నాయా ఈ కలికాలంలో బాటి వాళ్ళని జీతంలో బావలేక బ్రతుకుతుంటే ఇదొహటా!" అంటూ గొణిగాడు మధ్యవయసులో ఉన్న ఇంకొక (మిగతా ౩౨ పేజీలో)

"నాలుగురు కలిసే వెలుగు"

—తిరుమల శ్రీనివాసాచార్యులు

ప్రమిదను పగులగొట్టేస్తే
పత్తిని కుత్తుకలుకోసేస్తే
పమురును స్వాహా చేసేస్తే
అగ్నిని భగ్నం చేసేస్తే
దీపానికి రూపముండదా
జ్వాలకు ప్రాణముండదా
అందుకే అంటున్నా—
ఏమనీ:—
నాలుగూ కలిస్తేనే వెలుగని
నలుగురూ కలిసి వుంటేనే
నరసమాజమని
పవనా గరిక సమాజమని.

విద్యార్థులను నిరంతర పఠనాసక్తుల చేయడం

ప్రవేశ పరీక్షల లక్ష్యం

రెండు సంవత్సరాల క్రితం వరకు వైద్య కోర్సులలో ప్రవేశానికి మాత్రమే ప్రవేశ పరీక్షలుండేవి. గత రెండేళ్ళుగా విశ్వవిద్యాలయ స్థాయిలో పోను గ్రాడ్యుయేటుకోర్సులకు ప్రవేశ పరీక్షలనునిర్వహిస్తున్నారు. ఈకోర్సులలో కూడా కొన్నింటికి మాత్రమే ప్రవేశ పరీక్షలుండేవి. కాని గడిచిన సంవత్సరం నుండి అన్నికోర్సులకు ప్రవేశ పరీక్షలను నిర్వహించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయించింది. అండర్ గ్రాడ్యుయేటు కోర్సులకు కూడా ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని గత ఏడాదే ఉస్మానియా విశ్వవిద్యాలయం నిండికేటు మాత్రప్రాయంగా నిర్ణయంగై కొన్నది. యితే ఈ ఏడాది నుండి ఆ నిర్ణయం అమలుజరుపాలని అభిప్రాయపడింది. ఈ మేరకు సిండికేటు తిరిగి నిర్ణయం తీసుకొన్నది. ప్రవేశ పరీక్షలకు అధికారులుతగ్గ్యాలతీసుకుంటున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం గత సంవత్సరమే చేసిన నిర్ణయానికి, ఈ సంవత్సరం ప్రారంభించిన అమలుకు మధ్య తేల ఎత్తిన విభిన్న దృక్పథాలను, అభిప్రాయాలను సమన్వయ పరచి ఆలోచించి ఈ అండర్ గ్రాడ్యుయేటు కోర్సులకు ప్రవేశ పరీక్షలు అవసరమా, కూడదా అనే విషయమై ఒక విధాన నిర్ణయం చేయవచ్చు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతపు కళాశాలలలో గత సంవత్సరం అండర్ గ్రాడ్యుయేటు కోర్సులకు నీట్టకన్న ఎక్కువగా దరఖాస్తులు వచ్చినవి. ఈ సంవత్సరం పరిస్థితిఅందుకు విన్నంగా ఉన్నది. విద్యా ప్రమాణాలు పెరుగు పరిచేందుకు ప్రభుత్వం విద్యాధికారులు కృతనిశ్చయంతో ఉండడంవల్ల ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షలనుపకడ్బందీగా నిర్వహించారు. విద్యార్థులు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉత్తీర్ణులు కాలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతం కళాశాలలో 8000 విద్యార్థులకు అండర్ గ్రాడ్యుయేటు కోర్సులలో ప్రవేశానికి అవకాశముండగా దరఖాస్తు చేసిన వారు 6000 మాత్రమే. ఇంటర్ పరీక్ష ఫలితాలు తక్కువగా ఉన్నందు వల్ల అండర్ గ్రాడ్యుయేటు కోర్సులలో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం వృథా అనీ దాని వల్ల ఖర్చు పెరగడం, పని భారం పెరగడం తప్ప ప్రయోజనం లేదని ఒక వాదన ఉన్నది. కొందరు ప్రముఖులు ఈ విషయాన్ని ప్రస్తావించారు ఉస్మానియా వైస్‌ఛాన్సలర్‌కు. అది కొందరికు లేఖలు వ్రాసినట్టు పత్రికలలో వార్తలు కూడా వచ్చినవి. ఏదీ ఏమైనప్పటికీ విద్యార్థులు ప్రవేశ పరీక్షల కోసం దరఖాస్తులు చేసి పరీక్షలకు సిద్ధపడుతున్నారు కూడా.

అండర్ గ్రాడ్యుయేటు కోర్సులకు ప్రవేశ పరీక్షల నిర్వహణ గురించి ఆమధ్య జరిగిన మూడు విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో కూడా చర్చకు వచ్చింది. అయితే (మిగత ౩౨ పేజీలో)

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పల్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు కమ్మని, రాస్‌బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యిస్తే చాలా పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు నాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, పీ శరీరంలో బాగా ఉపయోగించుకుంటుందని డాక్టర్లు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.

పెరుగుదలకు కాల్షియం కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో చాలా ఎక్కువగా పెరిగారని శాస్త్రీయ పరిశోధనలు రుజువు చేసింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

ICARDS/14 Tel



వాడకానికి-
తయారుగాఉన్న
టిక్-20

కలిపే గొడవ లేదు. మాతతీసి వాడండి. పిల్లలను తక్షణమే నిర్మూలిస్తుంది. పిల్లలు దాగుండే దగుళ్ళలో, సందులలో పడుపుబుడ్డిమరతలలో, పర్నీచర్ జాయింట్లలో, గోడ అంచుదిగువన మొదలైన స్థలాలలో క్రొత్త టిక్-20 వాడండి. క్రొత్త టిక్-20 ఇళ్ళలో పురుగులను చాలా సురక్షితమైనది. ఎందువలనంటే అది తక్కువ ఫాస్ఫరస్ లేకుండా చేయబడి, సంధి మిశ్రమంచేయబడి, వాడకానికి తయారు చేయబడింది. కొనుగోలుదార్ల రక్షణకోసం ఏర్పాటుచేయబడిన ప్రమాణాలు క్రొత్త నిబంధనలను పూర్తిగా అనుగుణంగా ఇది ఉంది.

కొనండి టిక్-20 నేడే
నిద్రపోండి హాయిగా ఈరాత్రి

రాల్లీస్ ఇండియా వారి ఉత్పాదన

RADEUS/R/T-J

ఈవారం గ్రహబలం

4-7-76 నుండి 10-7-76 వరకు

ప్రొఫెసర్ మూర్తి ఎం. ఎ., ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ 1-9-1113 /10,
దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి
కేతువు వృషభరాశి నుండి గురుడు మేషంలో 8నుండి గురుడు వృషభంలో, రవి, బుధ శుక్రులు మిథునంలో ఇటకర్కాటకంలో, కుజుడు సింహంలో, రాహువు తులలో, చంద్రుడు కన్య, తులా. వృశ్చికం, ధనుస్సుల్లో

మేషం

(అశ్వని. భరణి. కృత్తిక 1 ఏప్రిల్ 15 మే 14మధ్య పుట్టినవారికి)

మంగళ బుధవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగలుతాయి. కొన్ని వ్యవహారాలలో ఆశ్యం తప్పకపోయినా ఇన్నతస్థాయిగల వ్యక్తుల సహకారంవల్ల మీరు కార్యసాఫల్యం పొందగల్గుతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ప్రయాణాలు కొంత శ్రమకలిగించినా శుభ ఫలితాలనే ఇస్తాయి శుక్ర శని వారాలలో మాత్రం మీఆరోగ్యంలో లోపం కలుగకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం.

వృషభం

(కృత్తిక 2.3.4. రోహిణి. మృగ శిర 1.2 మే 15 జూన్ 14 మధ్యపుట్టిన వారికి)

ఈవారం హాయిగానే గడిచిపోతుందని చెప్పవచ్చు. మీరీవారంలో తలపెట్టుకున్న పనులన్నీ విరామంగా జరిగిపోతాయి. కొన్ని సందర్భాలలో డబ్బు విపరీతంగా ఖర్చుచేయవలసి వచ్చినా మిరేమీవెనక్కు తగ్గాల్సిన అవసరం ఉండదు. ఈ వారమంతా మీచేతికి ఏదోరీతిగా అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది మీకుటుంబమందలి వ్యక్తులకై విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల రాకవల్ల మీ ఇలు ఆనందోత్సాహాలతో కళకళలాడుతూ ఉంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు పైఅధికారుల మెప్పును పొందగల్గుతారు. శుక్ర శని వారాలలో ఏదగ్గరి ప్రదేశానికైనా ఏనోద యాత్రగా వెళ్ళే అవకాశం ఉంది.

మిథునం

(మృగశిర 3.4. ఆర్ద్ర. పునర్వసు 1.2.3 జూన్ 15 జూలై 14 మధ్యపుట్టిన వారికి)

సాహిత్య కళారంగాలు ఈ వారంలో మిమ్మల్ని విశేషంగా ఆకర్షిస్తాయి. ఈ సందర్భంగా మీరు కొంతడబ్బు ఖర్చు చేయడానికికూడా వెనకాడరు. అయితే, ఇట్టి ఖర్చులవల్ల ముందుముందు మంచి ప్రయోజనాలు ఉంటాయన్న నమ్మకం మీలో కలుగుతుంది. వృత్తివ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులువచ్చే వీలున్నది. అయితే మీరు శ్రమించి మీభావాలకు కార్యరూపం ఇవ్వాల్సి ఉంటుంది. తలపెట్టుకున్న పనులలో కొంతజాప్యం ఏర్పడినా మీరేమీ ఆందోళన చెందనవసరంలేదు. ఉన్నతస్థాయిగల మీ మిత్రులతోడ్పాటు ఆలస్యంగానైనా లభిస్తుంది. ప్రయాణాలలో వస్తువులు పోగొట్టుకొనే సూచనలున్నాయి.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమీ ఆశ్లేష జూలై 15.ఆగస్టు 14 మధ్య పుట్టిన వారికి.)

ఒకవైపున ఖర్చులు చాలా హెచ్చుగా ఉన్నా మరోవైపునుండి ఆదాయం అధికంగా లభిస్తూ ఉండడంవల్ల మీరు ప్రత్యేకమైన ఇబ్బందిని ఎదుర్కొనవలసిన అవసరం ఉండదు అయితే సాధ్యమైనంత పొదుపును పాటించడం మాత్రం అవసరమే అవుతుంది ఈ వారమంతా ఇంటా బయటా కార్యభారం పెరగడం సకాలంలో భోజనం, తగినంత నిద్రలేకపోవడం వల్ల మీ ఆరోగ్యంలో కొంత లోపంవచ్చే సూచనలున్నాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారులవల్ల మాట,రాకుండా జాగ్రత్తగా మలగడం అవసరం. వృత్తివ్యాపారాలలోకూడా ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర 1 ఆగస్టు 15సెప్టెంబర్ 14 మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. మంగళ, బుధ వారాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కొన్ని ముఖ్యమైన పనులకోసం అధికంగా డబ్బు ఖర్చుచేయవలసి వచ్చినా వారాంతానికి మీరు ఏ కొంతమిగుల నిలువ చేసుకొనగల్గుతారనే చెప్పవచ్చు. ఉద్యోగ పరిస్థితి ప్రోత్సాహకరంగానే ఉంటుంది. మీరు మీ తెలివితేటలు ప్రదర్శించి పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. ప్రయాణాలు సుఖకరంగానూ లాభదాయకంగానూ ఉంటాయి వృత్తి వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధి సూచింపబడుతున్నది. మీ పిల్లలకు సంబంధించినకార్యక్రమాలు ఈవారంలో మీ మనస్సును ఎక్కువగా ఆకర్షిస్తాయి. శనివారంనాడు మీ కేదైనా శుభవార్త అందే వీలున్నది.

కన్య

(ఉత్తర 2.3.4 హస్త. చిత్త 1.2 సెప్టెంబరు15.అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారం పరిస్థితులు గడచిన వారం కంటె ఎ కొంతయినా మెరుగుగానేఉన్నా యన్న నమ్మకం మీలో కలుగుతుంది. అయితే ఈ వారంలో పంపుడనలు చేలా భాగం ఆకస్మికంగా జరుగుతూ మిమ్మల్ని ఆశ్చర్యానికి ఎదుర్కొంటాయి. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో తప్పక మెరుగు అవుతుంది. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగంలోనో, వృత్తిలోనో చేరిపోయే అవకాశం ఉంది. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. ప్రయాణాలు సుఖకరంగానూ లాభదాయకంగానూ ఉంటాయి వృత్తి వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధి సూచింపబడుతున్నది. మీ పిల్లలకు సంబంధించినకార్యక్రమాలు ఈవారంలో మీ మనస్సును ఎక్కువగా ఆకర్షిస్తాయి. శనివారంనాడు మీ కేదైనా శుభవార్త అందే వీలున్నది.

తుల

(చిత్త 3.4. స్వాతి. విశాఖ 1.2.3. అక్టోబరు 15 నవంబరు 14 మధ్య పుట్టిన వారికి)

మంగళ బుధవారాలు మీకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాయని చెప్పవచ్చు. ఈసమయంలో మీరు తలపెట్టుకున్న పనులు చాలాభాగం విజయవంతమే కాగల్గుతాయి. మీ స్వయంకృషి, చాలా అవసరమే అవుతుంది. కాని అవసర సమయాల్లో ఉన్నతస్థాయిగల మీమిత్రుల సహాయ సహకారాలుకూడా తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పైఅధికారుల మెప్పును పొందగల్గుతారని చెప్పవచ్చు వృత్తివ్యాపారాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. మీకుటుంబంలో శుభకార్యాలు ప్రవేశించవచ్చును. అందుకు అనుకూలమైన పరిస్థితులుకూడా ముందు ముందు ఏర్పడనున్నట్లు విశ్వాసం ఏర్పడుతుంది.ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ . జ్యేష్ఠ నవంబరు 15.డిసెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

ఈ వారమంతా ఏదోరీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని అది హెచ్చుమొత్తాలలో ఉండకపోవచ్చు ఖర్చులు చాలా హెచ్చుగా కానవస్తాయి. ఈ పరిస్థితిని స్వయంగా దుర్కొనడానికి మీరుడబ్బు విషయంలో పొదుపును పాటించడం చాలా అవసరం. అయితే కొన్ని మార్గాలద్వారా తలవని తలంపుగా మీ చేతికి డబ్బు అందే సూచనలు కూడా ఉన్నాయి. మొత్తంమీద మీ చేతిలో ఏ కొంతయినా డబ్బు నిలువ ఉంటుందనే చెప్పవచ్చు, ఈ వారమంతా ఏదో కారణాన శ్రమ హెచ్చుగా ఉంటుంది. అందువల్ల మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండ తగు ముందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం గురు శుక్రవారాలలో మీ కేదైనా శుభవార్త అందే వీలున్నది.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. డిసెంబరు 15.జనవరి 13 మధ్యపుట్టిన వారికి)

మీరు ఆశించినంత అనుకూలత ఏ రంగంలోనూ మీకీవారంలో కానరాకపోవచ్చు, కొన్ని సందర్భాలలో మీరు ఉద్రేకపడి ఎదుటివారితో తగాదాకుదిగే సూచనలు కూడా ఉన్నాయి సాధ్యమైనంత వరకు విగ్రహంలో మెలగడం అవసరం. మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో మీ కంతగా సంతృప్తి నీయలేకపోవచ్చు. చేతిలోని డబ్బును పొదుపుగా వాడుకొనవలసి వచ్చినా అవసరాలకు ఇతరుల నుండి అప్పు తెచ్చుకొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల నుండి మాటరాకుండా జాగ్రత వహించాల్సి ఉంటుంది ప్రయాణాలు చేసేప్పుడు జేబుదొంగల పట్ల అప్రమత్తత అవసరం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3.4. శ్రవణం, ధనిష్ఠ 1,2.జనవరి 14 ఫిబ్రవరి14మధ్య పుట్టినవారికి)

వారాంరంభం మీకంతగా ఉత్సాహాన్ని ఇవ్వలేకున్నా క్రమంగా మీగృహ వాతావరణం, ఆఫీసు పరిస్థితులు మీకు అనుకూలంగామారి మీకు సంతృప్తినిస్తాయి ముఖ్యావసరాలకు చాలినంతడబ్బు ఏదోరీతిగా మీచేతికి అందుతూనే ఉంటుంది. సాహిత్య కళారంగాలు ఈ వారంలో మిమ్మల్ని విశేషంగా ఆకర్షిస్తాయి. సభలలో సమావేశాలలో పాల్గొని కొత్తవారితో పరిచయం చేసుకుంటారు. నూతన ఆదాయ మార్గాలు కూడా కానవస్తాయి. అయితే మీకు ఈవారమంతా శ్రమ అధికంగానే ఉంటుంది. మీ ఆరోగ్యంలో లోపం ఏర్పడకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమే అవుతుంది.

కుంభం

(ధనిష్ఠ3,4.శతభిషం.పూర్వాభాద్ర1,2,3 పిబ్రవరి 15-మార్చి 14 మధ్యపుట్టిన వారికి)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించేప్రయత్నాలు చేయడంమంచిది మిగతా దినాలు మీకు అంతగా అనుకూలించకపోవచ్చు. ఉద్యోగాలలో తోటివారిలో ఏవోస్వల్పవిషయాలపై తగాదాలు ఏర్పడేసూచనలున్నాయి మీ ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురు చూసిన డబ్బు సకాలంలో లభించకపోవచ్చు వృత్తి వ్యాపారాలలో ఏవో కొత్త సమస్యలు కానవస్తాయి. సాధ్యమైనంతవరకు ప్రస్తుతం కొత్త పనులేవీ ప్రారంభించకుండా ఉండడమే ఉత్తమం.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15-ఎప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. అది సోమవారాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కొన్ని సందర్భాలలో డబ్బు హెచ్చుగా ఖర్చు చేయవలసివచ్చినాసమీపభవిష్యత్తు ఇంకా డబ్బువిలువ ఉంటుందనే చెప్పవచ్చు ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. ప్రయాణాలు సుఖకరంగానూ లాభదాయకంగానూ ఉంటాయి వృత్తి వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధి సూచింపబడుతున్నది. మీ పిల్లలకు సంబంధించినకార్యక్రమాలు ఈవారంలో మీ మనస్సును ఎక్కువగా ఆకర్షిస్తాయి. శనివారంనాడు మీ కేదైనా శుభవార్త అందే వీలున్నది.

భూమికి సోదరగ్రహం

1978 డిసెంబరులో ఒక అమెరికన్ వ్యోమనౌక శుక్రగ్రహం చుట్టూ తిరుగుతుంటే మరొక అమెరికన్ వ్యోమనౌక శుక్రగ్రహం వాతావరణం కాలూకు ఉష్ణాంశ సాంద్రత, వివిధ భాగాలు, మేఘాల పొరలు, దాని విస్తీర్ణత మొదలైన వాటిని గురించి పరిశోధన జరిపే నాణ్యగల ప్రయోగ సాధనాలను ఆ గ్రహంమీదకు జారవిడుస్తుంది.

వేరువేరు పట్టాలపద్ధతిగాలి ఒత్తిడిని గాలి వేగాన్ని ఈ ఉపకరణాలు పరీక్షిస్తాయి. వీటిని తీసుకువెళ్ళే 'బస్సు' కూడా గ్రహ మండలంలోకి ప్రవేశించి వాతావరణాన్ని పరీక్షిస్తుంది. చివరికి ఇవన్నీ శుక్రగ్రహంమీద పడి విచ్ఛిన్నమై పోతాయి.

శుక్ర గ్రహం గురించి శాస్త్రజ్ఞులు తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. దాని వాతావరణమూ, శీతోష్ణస్థితి అనుకి కంగా ఉంటాయి. వాతావరణాని జీణంగా పరిశీలించడానికి అమెరికా చేసే తొలి ప్రయత్నాన్ని పయోనీర్ వీనస్‌మిషన్ అంటారు. ఈ ప్రయత్న ఫలితంగా వెల్లడైన అంశాలు ఇంతకు ముందే అమెరికన్ పైనర్-2. పైనర్-5 పైనర్-10 వ్యోమ నౌకలూ సోవియట్ రొదసీ నౌకలూ సేకరించిన సమాచారానికి మరింత తోడు కాగలదని అనుకొంటున్నారు.

శుక్రగ్రహ పరిమాణం, సాంద్రత ఇంచుమించు భూమికి సమమైనవి. పైగా ఇతర గ్రహాల కంటె అది భూమికి సన్నిహితంగా ఉంది. కనుకనే శుక్రగ్రహాన్ని భూమికి సోదర గ్రహం అని వ్యవహరిస్తారు.

అయినా, శుక్రగ్రహం, భూమి ఒకే కుటుంబానికి చెందినవిగా నేడు కనుపించటలేదు. దాని వాతావరణం భూమి వాతావరణం లాంటిది కాదు. అందులో ఎక్కువగా బొగ్గుపులుసు వాయువు ఉన్నది. నీటి ఆవిరి. హైడ్రోజన్ క్లోరైడ్, హైడ్రోఫ్లోరిక్ ఆమ్లం, హైడ్రోసల్ఫరిక్ ఆమ్లం గంధకికామ్లం మొదలైనవి ఉన్నాయి. కొంచెం నత్రజని కూడా అందులో కలిసి ఉండవచ్చు భూమి పుపరితలం కంటె శుక్ర గ్రహం ఉపరితలం వద్ద పీడనశక్తి 100 రెట్లు ఎక్కువ. దాని ఉపరితల ఉష్ణాంశం 484 సెంటిగ్రేడ్ ఉన్నది భూమిలాగే శుక్రగ్రహం తన చుట్టూ తాను తిరుగుతుంది. భూమి 24 గంటల కొకసారి తిరిగితే శుక్రగ్రహం 243 రోజుల కొక చుట్టు తిరుగుతుంది. దానిసంవత్సరం (సూర్యునిచుట్టూ అది ఒకసారి తిరగటానికి పట్టే కాలం) కన్నా దాని దిన ప్రమాణం ఎక్కువ. కాని దాని అసాధారణమైన లక్షణమేమిటంటే సౌర మండలంలోని భూమి తదితర గ్రహాలు తిరిగే దిశకు ఎదురుగా ఇది తిరుగుతూ ఉంటుంది.

సాంద్రత, పరిమాణం, ఉపరి మొదలైన వాటిలో భూమిలో అంత సామ్యంకల శుక్ర గ్రహం ఎందుకిలా ఇంత విస్మయంగా పరిణామంచెందింది? దీనికి, ఇంకా ఇతర ప్రశ్నలకూ లభించే సమాధానాలవల్ల భూమి ప్రస్తుత వాతావరణస్థితిని గురించి, భవిష్యత్తులో భూ వాతావరణ పరిణామాల గురించి అర్థం చేసుకొనటానికి కావలసిన లోతుపాతులు తెలియవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

వాతావరణ శాస్త్రజ్ఞుడూ, శుక్రగ్రహ నివాసుడూ, నాసా (అమెరికన్ వ్యోమ సంస్థకుచెందిన ఎమ్ఐటీ అయిన ఎస్. ఇచియాక్ రిసూల్ అంటారు కదా, "భూమి వాతావరణ పరిణామాన ఇక్కడి నుంచి ఇక ఎంత విస్తృతంగా జరిగినా, అందువల్ల మనకు అన్ని సమాధానాలు లభించవు పరిశోధనలు ఆ స్థితికి చేరుకొన్నాయి"

"శుక్ర. అంగారక, బృహస్పతి గ్రహాల వాతావరణ పరిస్థితులతులనాత్మక పరిశీలన మనురాను ప్రాధాన్యం వహిస్తున్నది. మనం భూమి వాతావరణాన్ని ఎలా మారుస్తున్నామో ఇందువల్ల తెలియవస్తుంది."

శుక్రగ్రహం చాలా వేడిగా ఉంటుంది. అందులో సముద్రాలు లేవు. అది చాలా నెమ్మదిగా తిరుగుతుంది అందువల్ల దాని గమన ప్రభావం అంతగా గణించదగింది కాదు అందులో రుతువులు లేవు. భూమిలాకాక, సూర్యుడివైపు దాని ధ్రువాలు ఒరగటం తక్కువ. ముందే ఊహించినట్టుగా మేరినర్-10వల్ల తెలియవచ్చిందేమిటంటే అక్కడి వేడిమి ఉపరితలానికి 60 కిలోమీటర్లు ఎత్తుకు పెరిగాయి. కొన్ని 35 నుంచి 52 కిలోమీటర్లదాకా పెరిగాయి. భూమిమీది వేడిమి 9.6 కిలోమీటర్లకంటె ఎత్తుకు వెళ్ళదు. భూమికీ శుక్రగ్రహానికీమధ్య మరికొన్ని వేదాలూ నాయి సూర్యునిలోని అణువులదిక్కునే మార్గగతిగే కక్షలో ఆయస్కాంత మండలం శుక్రగ్రహంలోలేదు. అందువల్ల ఈ అణువులు దాగా వేమన్న శుక్రవాతావరణ పొరతో సూటిగా తలపడితాయి అందువల్ల కొన్ని కొత్తవాయువులు ఏర్పడవచ్చు. పాలవి కొన్నింటివి తొలగింపవచ్చు. పైగా భూమి వైభాగములో సగంమాత్రమే వేడిమి ప్రసరిస్తుంది కాగా, శుక్రగ్రహం భాగమంతా వేడిమి వ్యాపిస్తుంది.

శుక్రగ్రహాన్ని పురస్కరించుకొని వాతావరణ శాస్త్రజ్ఞులు ఒకగ్రహపు వాతావరణం వ్యాప్తిమీది ప్రమాణ ప్రభావాలను వెడుచేయవచ్చునని ఆశిస్తున్నారు. ఉష్ణాన్ని నిల్వచేసే, ప్రసారంచేసే రీతులపై సముద్రాల ప్రభావాన్ని ఉష్ణగ్రహపై ఉత్పాదికాల ప్రభావాలనూ వేరు చేయవచ్చునని అంటున్నారు.

అమెరికన్ పైనర్-10 శుక్ర గ్రహం ప్రక్కగా 1974లోనే పయనించింది. శుక్ర గ్రహంమీద మేఘ

(మిగతా 6వ పేజీలో)

తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ

(3వ పేజీ తరువాయి)

టికే 7000 ఎకరాలలో రైతులు పంటలు పండించుకొనుచున్నారు.

మిగిలిన అలూరు కాలువ (తవ్వకము, గుత్తికాలువ (తవ్వకము పనులు ఈ సంవత్సరము జూన్‌లో పూర్తి అవుతాయని ఆశిస్తున్నాము. గుత్తికాలువద్వారా గుత్తికాలూకాలో 17,000 ఎకరాలభూమికి నీటివసతి కల్పించబడుతున్నది. మొత్తముమీద ఈ జూన్ నెలాఖరుకు గుంతకల్లు బ్రాంచి కాలువ దాని ఉపకాలువల క్రింద 47,960 ఎకరాల భూమికి నీటివసతి కల్పించబడగలదు.

కడపజిల్లా జమ్మలమడుగుకాలూకాలోని గండికోటకు 2.5. మీ. దిగువనవున్న మైలవరం గ్రామంవద్ద పెన్నారుకదిపై 80 అడుగులఎతున 2,850 మీటర్ల పొడువున డాముకట్టి 870 కోట్ల ఘనపుటడుగుల నీరు నిలువచేయుటకు 976 లక్షల రూపాయల ఖర్చుతో జలాశయమువర్మించు పని చాలా ముమ్మరంగా సాగుచున్నది ఈ జలాశయంనిండినపైపున 176 లక్షల రూపాయలఖర్చుకాగల 43 కిలోమీటర్ల పొడవుగల కాలువను (తవ్వి కప్పివేయటల్లా జమ్మలమడుగు కాలూకాలోని 25,000 ఎకరాల భూమిని ఉత్తరపైపున 146 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి 35 కిలోమీటర్ల పొడవుగల కాలువను (తవ్వి 50,000 ఎకరాల భూమిని సాగులోనికి తీసుకొని వచ్చినట్లు నిర్ణయింపబడినది. ప్రస్తుతము దక్షిణ కాలువ (తవ్వకము పని గూడా చాలా చురుకుగా సాగుచున్నది. మైలవరం జలాశయం దాని కాలువల (తవ్వకము పనిపై యింతవరకు 423 లక్షలరూపాయలు ఖర్చు పెట్టబడినది. ఈ జలాశయము క్రింద ఈ ఆర్థిక సంవత్సరము నుండి ఒక్కొక్క సంవత్సరమునకు 25,000 ఎకరముల చొప్పున మూడు సంవత్సరములలో మొత్తము 75,000 ఎకరములకు నీటి వసతులు కల్పించునట్లు పనులుజరుగుచున్నవి. మైలవరము జలాశయము నిర్మించుట వలన పొన్నతోట, దిగువపట్నం. బాదరాబాదు, గూడెంచెరువు, గండికోట, మైలవరము, దావల్లె. ఉకరాపేట, చౌటపల్లె మొదలగు పదివల్లె గ్రామములు నీటిలోమునిగిపోతున్నవి. పై గ్రామవాసులకోరికపై పునరావాస సౌకర్యములు త్వరితగతిని కల్పించబడుచున్నవి.

ఇంతకుముందు చెప్పిన తుంగభద్ర ఎగువ కాలువ పనులతోబాటు 470 కోట్ల ఘనపుటడుగుల మేరకు తుంగభద్ర ఎగువకాలువ నీటిని తుంపెరాకట్ ద్వారా చిత్రావతి నదికి మళ్ళించి 514 లక్షల రూపాయల ఖర్చుతో పులివెందుల కాలువ ద్వారా కడపజిల్లా పులివెందుల తాలూకాలోని 60,000 ఎకరాల భూమిని కూడా సాగులోనికి తీసుకొని వచ్చుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. తుంగభద్ర ఎగువ కాలువ నీటిని ఉరవకొండ డివిజన్ ద్వారా పెన్నారుకదికి వంపి, దాని నుండి మధ్య పెన్నారు. దక్షిణకాలువకు దీనినుండి తుంపెరాకట్ ద్వారా చిత్రావతి నదిలోనికి వంపి ఆనకట్టకట్టి, పులివెందుల కాలువలోనికి నీరు వంపు ఏర్పాట్లు గావింపబడినవి. ఈ విధముగా నీటివి వంపుటకుగాను మధ్య పెన్నారు దక్షిణ కాలువను వెడల్పు చేయుటయు అవసరమైనచోట్ల లైనింగు మొదలయినపనులు ప్రారంభింపబడి చురుకుగా సాగుచున్నవి.

5వ సంవత్సర ప్రణాళికాంతానికి అనగా 1979వ సంవత్సరం మార్చి ఆఖరుకు తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ నిర్మాణ పనులన్నియు పూర్తి అగునని ఆశింపబడుచున్నవి. ఇప్పటి వరకు తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ పనులకు గాను 1822 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడమైనది. తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశకు సంబంధించిన పనులన్నియు అనుకున్న ప్రకారము ఐదవ ప్రణాళికాంతానికి పూర్తి చేయుటకు నీటిపారుదలశాఖ కాయకర్తలు కృషి చేయుచున్నది. ఈవిధముగా ఐదవ ప్రణాళిక పూర్తియగు నాటికి అనగా 1979 మార్చి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తిచేయబడి రాయలసీమలో ఆహారోత్పత్తి అభివృద్ధి చెందగలదు

మన ప్రియతమ ప్రధాని రూపొందించిన 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక క్రింద మన దేశం మొత్తంమీద ఒక కోటి 25 లక్షల ఎకరాలకు అదనంగా నీటిసాగు సౌకర్యము కల్పించాలని నిర్దేశింపబడినది. ఈ ప్రణాళికక్రింద అదనపు పనులు కల్పించబడుచున్న ప్రాజెక్టులలో తుంగభద్ర ఎగువ కాలువరెండవదశగూడా చేర్చబడినది

ఈ ప్రాజెక్టు నిర్మాణము కార్యక్రమములో నిర్దేశించినట్లుగా ఐదవ ప్రణాళికాంతానికి పూర్తికాగలదు.

రాయలసీమ ప్రజలను జీవనము నుండి కాపాడి సుఖజీవనము నిచ్చు తుంగభద్ర ప్రాజెక్టు క్రింద మొత్తం నాలుగున్నర లక్షల ఎకరములకు నీటి సాగు సౌకర్యము కల్పించబడును.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర సౌజన్యం)

ఒకనాటి మాటకాదు

(3వ పేజీ తరువాయి)

తను "పోవివ్యయ్యా" అన్నాడు ఇంకొందరు, ఇలా ప్రతిస్టేజీలో గొడవపడుతుంది.

నేను దిగిపోతూ ఆడబ్బి పరీక్షగా చూసాను. ఎర్రబారి ఆవిరిలా అగుపించింది. కళ్ళల్లోనుండి నీరు ఏకధారగా కురుస్తోంది. మాటిమాటికి తనవిడ్డ చచ్చిపోతుందనిచెప్తూ రాగాలు పెడుతోంది. నా మనసులో కలవిపేసే నటయింది కొంతకాలం క్రితం ఒకసారి ఒక్కడ్డ ఇదేరకంగాఏడుస్తూ, ఎంతో ఆలిగాచూస్తూ, గుండెలు కొట్టుకుంటూ చుట్టూమూగి, ఏదోదం చూస్తున్న వారితో మొరపెట్టుకుంది. ఎవ్వరూ నమ్మిన వాసానపోలేదు. పైపెచ్చు, ఇలా అడుక్కోవడం ఈరోజుల్లో ఒక "బిజినెస్"యి పోయిందంటూఒకరూ ఈపెను పలానారోజు. పలానాచోట. పలానా సాకాలోఅడుక్కోవటం చూసానని ఇంకొకరనూ. ఇలా ఎదివుంటే పదిరకాలుగా ఆవిడను తిట్టిపోసారు. అప్పుడు ఆమెను నేను నమ్మేసాను. కానీ, అక్కడి మూగిన వారందరూ ఆమెను అరికంగా తిట్టిపోయడంతో నిజమేననుకున్నాను. ఏవి ముగించుకుని రెండుగంటలతర్వాత ఆదేదారిలో తిరిగివచ్చిననేను, ఆదేరోడు ఎక్కనే తన కొడుకు శవం బట్టాపెట్టుకుని ఏడుస్తూ కూర్చున్న ఆమెనుచూసి నిరాయిపోయాను. తోచిన వాళ్లు. అప్పుడు, ఒక్కొకాని ఏదిరేసి వెళ్ళుతున్నారు.

నిజాన్నికూడా గ్రహించేస్థితిలోలేరు నేటి మానవులు. రోజులంత దారుణంగా మారుతున్నాయి. స్వార్థం, మోసం నానాటికి పెరిగిపోతున్నాయి. ఎంతమంది ఎన్నిరకాలుగా ఇతరులను మోసంచేసి డబ్బు సంపాదించడం లేదు? కానీయితే, మోసం చేయడంలో మోతాదు లేదుముంది. నీతి, నిజాయితీతో బ్రతికేవాళ్ళే చాలా తక్కువ. ప్రతి ఒక్కరు ఏదోరకంగా ఎవరినో ఒకరిని, తప్పకుండా మోసం చేస్తున్నారు. కేరళం డబ్బు విషయంలో నేమిటి. ఒకరి నమ్మకాన్ని, విశ్వాసాన్నికూడా మోసం చేస్తున్నారు. అలాచేస్తూ తమనుతాము మోసం చేసుకుంటున్నామని గ్రహించలిగేవాడు చాలా కొందరు.

ఆ సంఘటన గుర్తుకువచ్చి నా ఒళ్ళు జలదరించింది. ఆపలో ఉన్నవారిని రక్షిస్తే ఆ భగవంతునికి సంతృప్తి కలుగుతుందంటారు. డబ్బు శాశ్వతం కాదుకదా! నాకు ఆరోజే వచ్చిన స్కాలర్‌షిప్ డబ్బులు 100 రూపాయల్లోంచి 50 రూపాయలు తీసి ఇచ్చివేసాను, ఆవిడ బస్సులోనే నాకాళ్ళు పట్టుకుంది. నేను దిగిపోయాక నెమ్మదిగా కదిలింది బస్సు.

ఆనారోగ్యంగాఉన్న నా స్నేహితుణ్ణి పలుకరించి, ఆరోజు జరిగిన సంఘటన నెమరు వేసుకుంటూ దాదాపు 3 గంటలకు బయలుదేరాను. టాంకుబండుపై నుండి వచ్చే చల్లనిగాలి నన్ను ఆహ్వానించింది. ప్రశాంతంగాఉన్న ఆనీటినిచూస్తూ చల్లనిగాలి పీలుస్తూ, అలోచినూ వేడుతున్నాను. కొంతదూరం నడిచాక నామందు కనిపించిన దృశ్యంచూసి నా కళ్ళను నేను నమ్మలేకపోయాను.

టాంకుబండు మధ్యలోఉన్న కాంటీన్ దగ్గర ఇద్దరు చిన్నపిల్లలు. ఒక బిచ్చగాడి బైతులా ఉన్నవాడితో బస్సులో డబ్బులు పోగొట్టుకున్నా నన్నాడిది, ఏదైన (నా దృష్టిలో) బస్‌క్రింతింటూ కనిపించింది.

పెద్ద మనిషి

(3వ పేజీ తరువాయి)

అతడు బస్సు. "కాయకష్టంలా ప్రయత్నించాను. కాని యిదేమీ నేయపుమయ్యే నమ్మకం లేదు" అంటున్నాడు దెగ్గవడు.

చాలాసమయం గడిచింది. రిపేరు కోసం కావలసిన సామానేదో బస్సులో లేదని గొణుక్కుంటున్నాడు దెగ్గవడు అప్పటికే కండలు మొదలవడం వల్లకొందరు "ఈ వలిలో చావడంకంటె ఇంటికి వెళ్ళి రేపుదయం బస్సులో వెళ్ళవచ్చు." అంటూ ఇంటి త్రోవ పట్టారు

రామేశంతూడా కాసేపు కాసేపు ఆలోచించి ఇంటిముఖం పట్టడమె మేలనుకుని నడిక ప్రారంభించాడు.

* * *

ఇంటికి చేరుకున్న రామేశం విస్తుబడి నిలుచున్నాడు. తన కళ్ళను తానే నమ్మలేక పోయాడు. తాను వచ్చినపోట భూమి (క్రర్తలైనట్లు. తానొక పెనుతుఫానులోనూ, నుడి గుండెలోనూ చిక్కుకున్నట్లు పీలయ్యాడు. తన ఇంటిలో...ఆహా.. తాను నుండే ఏటేలు గారిల్లో తన భార్య-ఏటేలు.....నాగమ్మ, మాధవరావు..... ఇంకా అక్కడి నిలబడలేక పోయాడు రామేశం.

ఇలాగే బ్యాంకు వ్యవహారమనీ, పిల్లలకు విహారయాత్రలకనీ ఇంకెన్నో ఇంటి పనులకనీ పనులు పురిమాయించి ప్రత్యేకంగా తనసే వెళ్ళుచున్నడం. తాను ఏటేలు మాట కాదనలేక పోవడం. ఇంకెన్నో గత స్మృతులు తిరుగుతున్నాయి బుర్రలో...

బస్సు దాకా చేరుకున్నాడు రామేశము ఏదో లారీ వస్తే ఆ డ్రైవర్ను బ్రతిమాలి, ఇద్దరూ సమాయం యీ రెండు గంటలసేపు (ప్ర